www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 10 ఫిబ్రవరి 2023
5
అన్నమయ్య



మున్సిపల్ స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ న్యాయవాదిగా తాహిర్

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి మున్సిపాలిటీ స్టాండింగ్ కమిటీ కౌన్సిల్ న్యాయవాదిగా యస్.మహమ్మద్ తాహీర్‌ను నియమించినట్లు కమిషనర్ రాంబాబు గురువారం ఆదేశాలు జారీ చేశారు. రాయచోటి మున్సిపల్ స్టాండింగ్ కమిటీ కౌన్సిల్‌గా మూడేళ్ల వరకు హోదాలో కొనసాగుతారని చెప్పారు. ఇంతకు మునుపు ప్రభాకర్‌రెడ్డి కొనసాగారని, పదవీ కాలం ముగియడంతో సర్వసభ్య సమావేశంలో మొహమ్మద్ తాహీర్‌ను ఎంపిక చేశామని చెప్పారు. తనపై మునిసిపల్ శాఖ వారు నమ్మకముంచి మునిసిపల్ స్టాండింగ్ కమిటీ కౌన్సిల్‌గా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని, దీంతో తన బాధ్యత మరింత పెరిగిందని అడ్వకేట్ మహమ్మద్ తాహిర్ మీడియాతో తెలిపారు.


తాహిర్

మోగిన ఎన్నికల నగారా



- 16న మండలి నోటిఫికేషన్
- 23 వరకు నామినేషన్ల స్వీకరణ
- మార్చి 13న పోలింగ్, 16న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికల నగారా మోగింది. మూడు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల, మార్చి 13న పోలింగ్, మార్చి 16న కౌంటింగ్ నిర్వహించనుంది. మార్చిలో ఐదుగురు ఎంఎల్‌సిలకు పదవీ కాలం ముగియనుంది. శాసనమండలి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. గతేడాది నవంబర్ నుంచే ఎన్నికల వేడి ఊపందుకుంది. జిల్లా అధికార యంత్రాంగం ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్రంలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు పట్టభద్ర, రెండు ఉపాధ్యాయ ఎమ్మెలీ స్థానాల ఎన్నికలకు తెరలేచింది.

ఎన్నికల నిర్వహణ స్థానాలివే!

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మార్చిలోపు పట్టభద్ర, ఉపాధ్యాయ మండలి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. పట్టభద్రుల నియోజకవర్గం కింద కడప-కర్నూలు-అనంతపురం, ఉపాధ్యాయ నియోజకవర్గం కింద కడప-అనంతపురం-కర్నూలు నియోజకవర్గాలకు అభ్యర్థుల నామినేషన్ చేసుకోవాలని పేర్కొంది.

ఆర్నెళ్లుగా ఆశావహుల ప్రచారం

కడప-కర్నూలు-అనంతపురం పట్టభద్ర ఎంఎల్‌సి స్థానానికి పలువురు అభ్యర్థులు పోటాపోటీ ప్రచారం పర్వంలో నిమగ్నమయ్యారు. ఉపాధ్యాయ పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానానికి అధికార, ప్రతిపక్ష పార్టీల మద్దతుతో ఆర్నెళ్లుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు పలువురు నిరీక్షిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన అనంతరం పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కత్తినర సింహారెడ్డికి యుటిఎఫ్, ఎస్‌టియుకు నాయకత్వం భేషర తుగా మద్దతు ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో ముందంజలో సాగి పోతున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుండడం తెలిసిందే. వీరికి పోటీగా అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దించడంలో తలమునకలుగా ఉన్నాయి. ఓటర్ల నమోదు దగ్గర నుంచి ఎన్నికల ప్రచారపర్వం వరకు ఏతరహాలో సిద్ధమవుతున్నారో తెలుస్తోంది.

ఎన్నికల బరిలో ఎవరెవరు?

గత ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నుపూస గోపాల్‌రెడ్డి గెలిచినా ఆయనపై వ్యతిరేకత పెల్లుబుకిన నేపథ్యంలో వైసిపి ఆత్మరక్షణలో పడిపోయింది. ఆయన కుమారుడు రవీంద్రారెడ్డిని రంగంలోకి దించింది. టిడిపి తరుపున భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని బరిలోకి దించింది. వీరిద్దరికీ పిడిఎఫ్ తరుపున అనంతపురం జిల్లాకు చెందిన పోతుల నాగరాజు నుంచి గట్టి సవాల్ ఎదురు కానున్నట్లు పరిశీలకుల అంచనా. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి బరిలో నిలవడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులుగా ఎవరిని బరిలో నిలపాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రతిపక్ష పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల గోదా నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. అధికార వైసిపి ఇద్దరు యూనియన్ నాయకుల పేర్లను పరిశీలిస్తోంది. వీరిలో ఎవరి వైపు మొగ్గాలనే ఆలోచనలు సాగిస్తోంది. గతేడాది నవంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు నుంచి అధికార, ప్రతిపక్ష, పిడిఎఫ్ అభ్యర్థులు ఎన్నికల గ్రౌండ్‌వర్క్ నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఒకవైపు అధికార, ప్రతి పక్ష పార్టీ తరుపున కార్పొరేట్ శక్తులు, మరోవైపు పిడిఎఫ్ తరుపున యూనియన్ నాయకులు హోరాహోరీగా తలపడుతున్న నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తాం

- విలేకరుల సమావేశంలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గిరీష్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రకియపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప, అనంతపురం, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అసవరమైన అన్ని చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసిందని చెప్పారు. నోటిఫికేషన్‌ను 16న విడుదల, 23వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తామని చెప్పారు. 24న పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ల ఉపసహణకు 27వ తేదీ ఆఖరన్నారు. మార్చి 13న పోలింగ్, 16న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియను మార్చి 21లోగా పూర్తిచేస్తామన్నారు. కడప, అనంతపురం, కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు జిల్లాలో 22,542 మంది, కడప, అనంతపురం, కర్నూలు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు జిల్లాలో 2031 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు జిల్లాలో 23,776 మంది, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు జిల్లాలో 1534 మంది ఓటర్లు కలరన్నారు. జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు 46,318 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 3,565 మంది కలరన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రతి మండలంలో ఎంసిసి టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడను నియమిస్తున్నామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి మ్యాన్ పవర్ ఐడెంటిఫై చేసి, వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలానికి ఒకటి చొప్పున పోలింగ్ కేంద్రం, ఎక్కువ మంది ఓటర్లు ఉంటే అక్కడ రెండు పోలింగ్ కేంద్రాలు ఉంటాయన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పోలింగ్ కేంద్రాలు 44, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 32 పోలింగ్ కేంద్రలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్ఒ సత్యనారాయణ పాల్గొన్నారు.


జెసికి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

విదేశీ విద్యలో పేదలకు అన్యాయం : టిడిపి

ప్రజాశక్తి-రాయచోటి

విదేశీ విద్యా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపు వర్గాలకు క్యూఎస్-200 పేరుతో విదేశీ విద్య పథకం లబ్ధిదారులకు కుదించడం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మోసమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష పేర్కొన్నారు. గురువారం జెసి తమీమ్ అన్సారీయాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు వీలుగా గత ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని 2013లో ప్రారంభించిందని చెప్పారు. 2014 -19 మధ్యకాలంలో ఎపిలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు వర్గానికి చెందిన సుమారు 4,923 మందికి ఒకొక్కరికీ రూ.10 లక్షల చొప్పున టిడిపి ప్రభుత్వం అందజేసిందని చెప్పారు. ప్రస్తుత జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విదేశీ విద్య పథకాన్ని మూడున్నరేళ్లుగా నిలిపేసిందని వాపోయారు. పైగా 2018 -2019 విదేశీ విద్య పథకం ద్వారా విదేశాల్లో చదువుకుంటున్న వారికి రెండో విడత సొమ్ము చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. చాలామంది విద్యార్థులు ప్రభుత్వం ఫీజు చెల్లించక పోవడంతో వారు ఇంటికి తిరిగి వచ్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని రద్దు చేయలేదని, కొనసాగిస్తామని తొలి దఫా అసెంబ్లీ సమావేశాల్లో పేర్కొన్న ప్పటికీ గత మూడున్నర సంవత్సరాల పాటు నిలిపివేసిందని చెప్పారు. తాజాగా విదేశీ విద్య పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నప్పటికీ అసంబద్ధమైన అడ్డగోలు నిబంధనలు పెట్టి పైగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేరును పథకానికి తొలగించి ముఖ్యమంత్రి పేరును పెట్టుకోవడం ద్వారా రాజ్యాంగ నిర్మాతను అవమానించారున్నారు. మరోవైపు క్యూఎస్ 200 ర్యాంకింగ్ కలిగిన వర్సిటీల్లో సీటు వచ్చిన వారికే పథకం అనడం చాలా దుర్మార్గమైన నిర్ణయం అన్నారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలో కూడా క్యూఎస్ 500 ర్యాంకింగ్ యూనివర్సిటీలో సీటు వచ్చిన వారికి కేంద్ర పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి హుస్సేన్ మండల రూరల్ అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అమావాస్యపు రెడ్డయ్య, రాయచోటి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అతావుల్లా పాల్గొన్నారు.

సర్వే ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాయచోటి


డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం డైరీని కలెక్టర్ గిరీష, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయతో కలిసి గురువారం కలెక్ట రేట్‌లోని మినీవీడియో కాన్ఫరెన్స్‌హాల్లో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సర్వేయర్లందరూ సర్వే పనులను ఎప్పటి కప్పుడూ పూర్తి చేసి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ జయరాజు, ఆర్‌డిఒ రంగస్వామి, సర్వేయర్లు పాల్గొన్నారు.

నాడు-నేడు మారని తీరు!

- నత్తనడకన భవన నిర్మాణాలు
- 20 శాతం లోపే పనులు పూర్తి
- జూన్ నాటికి పూర్తయ్యేది అనుమానమే

ప్రజాశక్తి-రాయచోటి

ఎంతో ఆర్భాటంగా అట్టహాసంగా ప్రారంభించారు. ఆపై చేతులెత్తేశారు. ఇదీ జిల్లాలో నాడు-నేడు పథకం కింద చేపట్టిన భవన నిర్మాణాల దుస్థితి. పనుల పరిస్థితి చూస్తుంటే నత్తనకు నడకలు నేర్పుతున్నట్లుగా ఉంది. గతేడాది జూన్‌లో పనులకు శ్రీకారం చుట్టి.. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఐతే పనులు సాగుతున్న తీరు, సామగ్రి కొరతతో.. గడువును ఈ ఏడాది జూన్ నాటికి పెంచారు. ఇప్పటికైనా నిర్మాణాలు పూర్తవుతాయా అంటే.. అదీ చెప్పలేని పరిస్థితి..

రాష్ట్రంలో కర్పొరెట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పనులను చేపట్టింది. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ పనులు జిల్లాలో నత్తనడకన నిర్మాణాలు సాగుతున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం, కొన్నిచోట్ల ఆలస్యం కావడం,కోర్టు, వివిధ కారణాల వల్ల భవన నిర్మాణ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొదటి విడత పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో రెండువ విడతలో నాడు-నేడు కింద రూ.348 కోట్లు అంచనాతో 1037 భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 20 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయి. కొన్నిచోట్ల పనులు మొదలు పెట్టలేదు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో వసతులు సరిగ్గా లేవని ఉద్దేశంతో నాడు-నేడు పథకం కింద జూనియర్ కళాశాలలు, అంగన్వాడీ


సుండుపల్లె మండలం చెన్నంశెట్టిపల్లెలో ఆగిన అంగన్వాడీ కేంద్రం పనులు


రాయచోటి కె.రామాపురంలో నిలిచిపోయిన పాఠశాల భవనం పనులు

కేంద్రాలు, ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాడు-నేడు నిర్మాణ పనుల బాధ్యతను పాఠశాల విద్యా కమిటీ విభాగానికి అప్పగించారు. జిల్లాలో రెండవ విడత జూనియర్ కళాశాలలో 21, అంగన్వాడీ కేంద్రాలు 141, మిగిలిన ప్రభుత్వ పాఠశాలను 875 భవనాల పనులు ప్రారంభించారు. మరుగుదొడ్లు, తరగతి గదులు నిర్మాణం, తాగునీరు ఏర్పాటు, ప్రహరీ గోడ, వంటగది, ఇతర పనులను చేపడుతున్నారు. ఇప్పటి వరకు 20 శాతం పూర్తయినాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. మిగిలినవి వివిధ దశలలో నిర్మాణ పనులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. మిగిలిన 80 శాతం పూర్తవ్వాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందో వేచిచూడాలి. చేసిన పనులకు సకాలంలో బిల్లు రాకపోవడం మిగిలిన పని పూర్తి చేసిన బిల్లుల వస్తాయనే నమ్మకం లేకపోవడంతో పలువురు కాంట్రాక్టర్లు పనులను వదిలేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ పాఠశాలలో వసతి సమస్య కారణంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమై విద్యను అందించలేక అందించలేకున్నామని పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. కొన్ని పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉండడంతో తరగతి గదులు సరిపోవడంలేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. కొన్ని అంగన్వాడీ సెంటర్లకు అద్దె కట్టుకోలేక, సకాలంలో బిల్లులు రాక అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం జూన్ నాటికి పనులు వంద శాతం పూర్తి చేయాలని పేర్కొంటోంది. సకాలంలో పనులు పూర్తిస్థాయిలో అవుతాయో లేదో వేచి చూడాల్సిందే.

నిర్మాణ పనులు వేగవంతం చేస్తాం

జిల్లాలో నాడు-నేడు భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నాం. ప్రధానోపాధ్యాయులతో రోజూ సమీక్షలు నిర్వహించి, నిర్మాణాల పురోగతిని తెలుసుకుంటున్నాం. గతంలో బిల్లుల చెల్లింపుల్లో కొంత ఆలస్యమైంది. ప్రస్తుతం చేసిన పనులకు బిల్లులు వెంటనే విడుదలవుతున్నాయి. జూన్ నాటికి పూర్తి స్థాయిలో భవన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అన్ని ఏర్పాటు చేస్తున్నాం.

- వై.రాఘవరెడ్డి, డిఇఒ, రాయచోటి.


మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, జిందాల్ ఎమ్‌డి

15న కడప జిల్లాకు సిఎం రాక

- ఉక్కు పరిశ్రమకు భూమిపూజ
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, జిందాల్ ఎమ్‌డి

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్

మండలంలోని సున్నపురాళ్లపల్లె సమీపంలోని కన్యతీర్థం వద్ద ఏర్పాటు చేయనున్న ఉక్కు పరిశ్రమకు ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. సున్నపురాళ్లపల్లె వద్ద ఇదివరకే వేసిన వైఎస్ఆర్ స్టీల్ హైగ్రేడ్ శిలాఫలకం వద్దకు గురువారం కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎపి హైగ్రేడ్ స్టీల్ ఎమ్‌డి ఎస్.షన్మోహన్, జమ్మలమడుగు ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వైఎస్ఆర్ స్టీల్ ప్లాంట్ శిలాఫలకం ప్రదేశం, ఎడమ వైపున ఎపి సెవెంత్ హైగ్రేడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో శిలాఫలకం వేయనున్నారు. అందుకు భూమిపూజ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వేస్తారని కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. రెండు హెలీప్యాడ్‌లు వేయా లని, 500తో ముఖ్యమంత్రి కూర్చొని అధికారులతో సమీక్ష చేసేందుకు జర్మన్ హ్యాంగర్ టెంట్ వేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈ నెల 16 నుంచి అమలులోకి రావడంతో బహిరంగ సభ ఉండక పోవచ్చని సమా చారం. గతంలో వైసిపి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలలో ఉత్పత్తి జరుగుతుందని చెప్పిన్న ట్లుగానే ఆరు నెలల్లో అయితే శంకుస్థాపన చేసి నాలుగో సంవత్సరంలో అదే ప్రదేశం వద్ద మరో కంపెనీతో శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కార్యక్రమంలో డిఎస్‌పి నాగరాజు, తహశీల్దార్ తిరుపతయ్య, సిఐ సదాశివయ్య, సర్వేయర్ హరి, అధికారులు పాల్గొన్నారు.

'రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి'


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ

ప్రజాశక్తి - రాయచోటి

రీసర్వే కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా చేపట్టాలని సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలకు సూచించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా స్థానిక కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీ య డిఆర్ ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని చెప్పారు. జిల్లాలో సర్వే టీం గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. భూ వివాదాలను పరిష్కరించడం అన్నది సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యాల్లో ఒకటని, ఆ దిశగా సమగ్ర సర్వేను నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తిచేయడానికి సంబంధిత అధికారులు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన రీసర్వేలో ఎదుర్కొన్న సమస్యలు ఇబ్బందులపై దృష్టి పెట్టి ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరింత మెరుగ్గా రీసర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రీసర్వే అంశంలో భాగంగా గ్రామాలలో మాడ్యుల్స్ అన్ని పక్కాగా పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్లు, ఆర్‌డిఒలు సర్వే నిర్వహిస్తున్న గ్రామాన్ని తప్పక సందర్శించాలని చెప్పారు. రీసర్వే పూర్తయిన చోట ఏదేని కారణాలవల్ల ఇంకా భూహక్కు పత్రాలు పంపిణీ చేయని గ్రామాలలో సమస్యలు పరిష్కరించుకొని త్వరితగతిన భూహక్కుపత్రాలు పంపిణీ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే గ్రామాలలో రైతులందరికీ నోటీసులు జారీ చేసి సర్వే పూర్తయిన తర్వాత తప్పకుండా సంతకాలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సర్వే సిబ్బంది, తహశీల్దార్లతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకొని నిర్దేశించిన కాల పరిమితిలోగా సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా చేపట్టేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. రీ సర్వే వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందన్నారు. సర్వే పనులను అధికారులు బాధ్యతగా తీసుకొని నిర్దేశించిన గడువులోగా రీ సర్వే పూర్తి చేయాలన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్

రాజంపేటలో ప్రతి రైలూ ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలో ప్రతి రైలును ఆపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలు రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట రైల్వేస్టేషన్లఓ కనీసం ప్యాసింజర్లు, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లకు మాత్రమే పరిమితమవడం తప్ప మరో రైలు స్టాపింగ్ లేదన్నారు. పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే రాజంపేట పట్ల రైల్వే శాఖ నిర్లక్ష్యం వహిస్తోందని తెలిపారు. ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళుఆపకపోవడానికి ప్రధాన కారకుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డే కారణమన్నారు. బ్రిటీష్ కాలం నుండి అనేక ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రూళ్లు ఆపుతున్న సందర్భంలో జిల్లా విడిపోయిన సందర్భంగా రాజంపేట పార్లమెంట్ కోటలో ఏ ఒక రైలు ఆగడం లేదన్నారు. జిల్లా రాజంపేట పార్లమెంట్ హెడ్‌క్వార్టర్‌లో వైద్య కళాశాల కట్టాలని చెప్పినప్పటికీ కళాశాలను మదనపల్లికి తరలించుకోవడం, జిల్లా కేంద్రాన్ని రాజంపేట కాకుండా రాయచోటికి తరలించడం పాలకుల నిర్లక్ష్య ధోరణి తప్ప మరొకటి కాదన్నారు. రాజంపేట ప్రజానీకం దగ్గరలో తిరుగుబాటు చేయడానికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. పదేపదే రాజంపేట ప్రజానీకాన్ని పాలకులు దగా చేయడం తప్ప ఏ విషయం లోనూ న్యాయం చేయడం లేదన్నారు. జిల్లా పోయింది, వైద్య కళాశాల పోయింది, ప్రభుత్వ కార్యాలయాలు పోయాయి.. ఇలా చెప్పుకుంటూ పోతే రాజంపేట ప్రాంతం ఎడారి ప్రాంతంగా మార్చే కార్యక్రమానికి వైసిపి అభ్యర్థులు కంకణం కట్టుకున్నారన్నారు. తక్షణమే ఎంపీ మిథున్ రెడ్డి రైల్వే శాఖ మంత్రితో మాట్లాడి ప్రతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆపాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుండి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయడంలో పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. స్టేషన్ అవతల ఉన్న గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టడానికి సంవ త్సరాలు తరబడి చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. రాజంపేట నియోజకవర్గానికి జరుగుతున్నదగాపైన సిఐటియు, ఎస్ఎఫ్ఐ ఐక్య కార్యచరణ ద్వారా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ పాల్గొన్నారు.

టిడిపి వెంటే ముస్లిం మైనార్టీలు : ఆర్ఆర్

రాయచోటి: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో వారంతా సంపూర్ణ మద్దతు ఇస్తారని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 15, 14వ వార్డుల్లో టిడిపి శ్రేణులతో కలిసి రాష్ట్రానికి ఇదేమి కర్మ, రచ్చబండ అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన మైనార్టీలకు ఇచ్చామని తెలిపారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతల వివాహాలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చెల్లించమన్నారు. విదేశీ విద్యోన్నతి పథకం ముస్లిం విద్యార్థులకు నైపుణ్యాలు పెంచేందుకు సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణలు ఇచ్చామని తెలిపారు. ఇమాములకు గౌరవేతనం, రంజాన్ నెలలో ముస్లింలకు మైనార్టీలకు రంజాన్ తోఫా తో పాటు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన పేదలకు స్వయం ఉపాధి పొందుటకు తక్కువ వడ్డీ శాతంతో రుణాలు అందజేశామని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంకు చూసు కున్నారు తప్ప వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఖాదర్ బాషా, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్‌నిస్సార్, వీరభద్ర స్వామిగుడి మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, న్యూ ఆంధ్ర ముబారక్, మదన, చరణ్, సహదేవ, మస్తాన్, శ్రీనివాసులు, పెంచలయ్య, పిరయ్య, పెంచలయ్య, చంద్రశేఖర్, జగదీష్, అన్నయ్య, వీరనాగయ్య, శ్రీనాద్, శశి, చలమయ్య, జగదీష్, రెడ్డెయ్య, సోని రాజ్ కలీమ్, బసయ్య, జావిద్, మహబూబ్ అలీఖాన్, మీథేన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి కిషోర్ కుమార్ రెడ్డి

గర్భిణులు ఐరన్ మాత్రలు తప్పక వాడాలి

ప్రజాశక్తి -కలకడ

గర్భిణులు ఐరన్ మాత్రలను తప్పక వాడాలని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎన్.కిషోర్‌కుమార్‌రెడ్డి గర్భిణులకు సూచించారు. గురువారం పిహెచ్‌సిలో గర్భిణుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్త పరీక్షల్లో 10 గ్రాముల లోపు ఉన్నవారిని గుర్తించి వారికి తప్పక ఐరన్ సుక్రోజ్ పెట్టాలని, ఏడవ మాసంలో ఉన్నవారు క్రమం తప్పకుండా ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌కు తప్పక హాజరు కావాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో లభించే గుడ్డు, పాలు ఆహారము తప్పక తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్‌ఒ జయ రామయ్య, పిహెచ్‌ఎన్ కె.సుబ్బరత్నమ్మ, షేక్ ముజీబ్ బాష సూపర్వైజర్ రెడ్డమ్మ ల్యాబ్ టెక్నీషియన్ జమీల్ బాష, ఫార్మసిస్ట్ షఫీ బాషా, గణాంక అధికారి షేక్ ఇస్మాయిల్, స్టాఫ్ నర్స్ భారతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు వాణి, శ్రీలక్ష్మి, లక్ష్మీ దేవి, భాగ్యమ్మ, లక్ష్మి వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు రాజ సులోచన, అశ్విని లావణ్య కనకమ్మ, గోపీకృష్ణ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కలకడ :** ప్రతి విద్యార్థి ఆరోగ్య సూత్రాలు పాటించి వ్యక్తిగత పరిశుభ్రతను కలిగి ఉండాలని ఎర్రకోటపల్లి వైద్యాధికారి ఎన్.వి.కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఎర్రకోటపల్లి పంచాయతీ పాపిరెడ్డిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికల, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సుకన్య సంపృద్ధి యోజన, నిర్భయ చట్టము, దిశ చట్టము, బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలు, బేటీ బచావో బేటీ పడావో, బాలిక ఉజ్వల భవిష్యత్ పై అవగాహన కల్పించారు. రక్త హీనత నివారణ, ఋతుస్రావము, పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, సూపర్వైజర్ ముజీబ్, ఎఎన్ఎం వాణి, ఉపాధ్యాయులు బి.రమణ నాయక్, రెడ్డి కిరణ్, శివకుమార్, మహేష్, నరేంద్ర, వెంకటరత్నం, పాల్గొన్నారు. **పీలేరు :** గర్భిణులకు అందే ఆరోగ్య సమస్యలను తల్లి బిడ్డ సంక్షేమం దృష్ట్యా పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని ప్రతి గర్భిణి మహిళ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమేష్ రెడ్డి తెలియజేశారు. గురువారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు డాక్టర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీ కు రక్తపరీక్షలు, బరువు తూచడం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సూచన సలహాలతో భాగంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనత కు దారితీయు కారణాలు, వివరించారు. కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ వెంకటసుబ్బమ్మ, పర్యవేక్షకులు కృష్ణయ్య, స్టాఫ్ నర్స్, ఎఎన్ఎం నాగవేణి ఆశా కార్యకర్తలు గర్భిణీ మహిళలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ వైద్యుని విధానాన్ని ప్రజలు వినియోగించు కోవాలని వైద్యాధికారి డాక్టర్ జులేఖ బేగం తెలిపారు. గురువారం మండలంలోని ముష్టూరు పంచాయతీలో గృహ వైద్యుని విధానంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని వృద్ధులకు, బాలింతలకు, వికలాంగులకు, రోగులకు, ఇతర ప్రజలకు కుటుంబ వైద్యుని విధానము ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-నందలూరు



అధ్యక్షులు హరినాథ్



ప్రధాన కార్యదర్శి రమేష్ జోషి



కోశాధికారి సుధాకర్

నందలూరు శాఖ ఆధ్వర్యంలో నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బిల్లా హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి, డిఎలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్ల సాధనకు ఆందోళనలు చేపట్టామని తెలిపారు. యుటిఎఫ్ నాయకుడు రౌఫ్‌బాష ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షుడు గా చంద్ర ఓబుల రెడ్డి, అధ్యక్షుడుగా హరినాథ్, ప్రధాన కార్యదర్శిగా రమేష్ జోషి, కోశాధికారిగా సుధాకర్, సహాధ్యక్షుడుగా బి.వి.సుబ్బరాయుడు, కృపానందం, మహిళ ఉపాధ్యక్షురాలుగా ప్రసూన, సింగారమ్మ, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.రౌఫ్‌బాష, ఎస్.శామ్యూల్, ఎస్.ప్రేమ్ కుమార్, శివవం ప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శులుగా విశ్వనాథ్, గణేష్, కిరణ్ బాబు, జమాల్ బాష, ఎన్ఎస్‌కె రెడ్డి, జిలాన్, వీరారెడ్డి, చాంద్‌బాష, రాజశేఖర్, 12 మంది మండల కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్య క్రమంలో ఇమామ్‌బాష, విజయకుమార్, కృష్ణయ్య, అరెం చిన్నరెడ్డన్న పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-పెద్దమండ్యం



భోజనాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

మండలంలోని సిద్దవరం కస్తూర్బా బాలికల పాఠశాలను ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిశుభ్రత, మరుగు దొడ్లు, నీటి సౌకర్యాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అంద చేస్తున్నారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనాన్ని పరిశీలించి నాణ్యతగా ఉండాలని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి ఇమ్మా నుయేల్, కృష్ణయ్య, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

బిసిల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

ప్రజాశక్తి-కలికిరి



నియామక పత్రాలు అందుకుంటున్న నూతన కమిటీ సభ్యులు

బిసిల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని మండల బిసి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విశ్వేశ్వరయ్య తెలిపారు. గురువారం బిసి మండల కమిటీని నియోజకవర్గ బిసి అధ్యక్షుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల బిసి సంఘం అధ్యక్షుడిగా విశ్వేశ్వర రావుతో పాటు ఉపాధ్య క్షులుగా నుర్ మోహమ్మద్‌లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆర్.కృష్ణయ్య బిసిల కోసం చేస్తున్న పోరాటాలలో పాల్గొని, పార్లమెంటులో రిజర్వేషన్ దానికోసం పోరాడుతున్న కృష్ణయ్య కు అందరం మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షులు ప్రదీప్ కుమార్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

మండల కో-ఆప్షన్ సభ్యుడు మృతి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఆకేపాటి మురళి రెడ్డి, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, మైనారిటీ నాయకులు జాహిద్‌అలీతో పాటు పలువురు నాయకులు మస్తాన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



నందలూరు : ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి కె.లత



రాజంపేట : విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు, ఫిర్యాదు దారులు సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ సిఐ నరసింహారావు పేర్కొన్నారు. కేసులను పరిష్కరించుకునేందుకు ఇది సదవకాశమని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మెగా లోక్ అదాలత్ పైన పోలీసు సిబ్బంది పట్టణ పరిధిలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ నరసింహారావు మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గమని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మహిళా పోలీసులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. **రామసముద్రం :** మండలంలోని ప్రజలకు చట్టాలపై అవగాహన తేవడానికి ఎస్ఐ రవీంద్ర బాబు ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టులో కేసులపై పోరాటం చేయలేని వారికి న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. చట్టాల గురించి తెలియపోవడం వల్లే ప్రజలు నేరాలకు పాల్పడుతున్నారని, క్రయ విక్రయాలు, లావాదేవీలలో మోసాలకు గురువుతున్నారని అన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకుంటే ఇరువురూ కేసులో విజయం సాధిస్తారని, కేసుల సంఖ్య తగ్గి ప్రభుత్వంపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **కలకడ :** విరోధములు వద్దు రాజీ పడడమే ముద్దు అన్న నినాదంతో ప్రజలు ముందుకు నడవాలని కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర సూచించారు. జిల్లాలోని అన్ని కోర్టులలో ఈనెల 11న 10.30 గంటలకు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. **నందలూరు :** జాతీయ లోక్ ఆదాలత్ పై అవగాహన కల్పిస్తూ కోర్టు ప్రాంగణం నుంచి స్థానిక బస్టాండ్ కూడలి వరకు సైకిల్ ర్యాలీని గురువారం చైర్మన్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, జూనియర్ సివిల్ జడ్జి కె.లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, కక్షిదారులు రాజీమార్గంలో క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నర్సింహులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు, కక్షిదారులు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మూడు రోడ్ల కూడలిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత కేసులు, పెండింగులో ఉన్న బ్యాంకు రుణాలు, కేసులు ఇతర ఇతర కేసులు పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు సులభంగా పరిష్కరించు కోవచ్చునని టూటౌన్ సిఐ ఎస్.మురళీ కృష్ణ, తాలూకా సిఐ సత్య నారాయణలు పేర్కొన్నారు. ఈనెల 11న పట్టణంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ వారి అనిబిసెంట్ సర్కిల్ నుంచి బెంగళూరు బస్టాండు, తారకరామా సర్కిల్ మార్కెట్, పోస్ట్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎస్ఐ హరిహర ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రామాంజనేయులు, పిఎల్‌వి సుభద్రమ్మ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు మోహన వల్లి, జ్యోతి, ఖాజావలి, బోర్డు స్వచ్ఛంద సంస్థ సిబ్బంది శ్రీధర్, అజయ్ కుమార్, మహిళా పోలీసులు ,విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రభుత్వ, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు సిడిపిఒ సుజాత తెలిపారు. గురువారం మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలైన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, ఆదర్శ పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు సిడిపిఒ సుజాత, వైద్యాధికారి డాక్టర్ జులేఖ బేగం, ఎంఇఒ రాజగోపాల్, పాఠశాల ప్రిన్సిపల్ ముని వెంకటమ్మ, కెఎస్ఎన్ మూర్తిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వాల్మీకిపురంలోని ఓ పాఠశాలలో జరిగిన సంఘటనతో కలెక్టర్, విద్యాశాఖ అధికారులు అప్ర మత్తమై విద్యార్థినీల భద్రతకు ప్రత్యేక చర్యలను తీసుకుంటూ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో సిడిపిఒ, మెడికల్ ఆఫీసర్, ఎంఇఒ, పాఠశాల ప్రిన్సిపల్ నలుగురు సభ్యులుగా ఉంటారని తెలిపారు. వారు రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులతో తరచూ మాట్లా డుతూ విద్యార్థినిల ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యలు, వారి భద్రత గురించి ఎప్పటి కప్పుడు తెలుసు కుంటారని అన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉండటానికి వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం, పౌష్టికాహారం తీసుకోవటం, తరచూ చేతులను శుభ్రత చర్యలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సిడిపిఒ సుజాత, డాక్టర్ జులేఖ బేగం, కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ మునివెంకటమ్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కెఎస్ఎన్ మూర్తి, అంగన్వాడీ సూపర్వైజర్ భాను లక్ష్మీదేవి, ఎఎన్ఎం ఆబీదా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కం భవారిపల్లి :** జిల్లా రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం అధికారి డాక్టర్ శేషగిరి బాబు ఆధ్వర్యంలో మండలంలోని వగళ్ళలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బాలిక సంరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం మెడికల్ ఆఫీసర్, ఎంఇఒ, ఐసిడిఎస్ సూపర్వైజర్, పాఠశాల ప్రిన్సిపల్ కమిటీగా ఏర్పడ్డారు. పాఠశాల నందలి విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులతో అవగాహన సమావేశం నిర్వహించి వారికి రక్తహీనత నివారణ, చేతుల శుభ్రత, రుతుస్రావ పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 112, 181, 1098, 108, 104 ఆవశ్యకతను గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంఇఒ రెడ్డి భాషా, మెడికల్ ఆఫీసర్ రేష్మ , పాఠశాల ప్రిన్సిపల్ ఎం.శ్రావణి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంత, హెల్త్ సూపర్వైజర్ పురుషోత్తం, స్టాఫ్‌నర్స్ సులోచన, సిహెచ్ఒ చందన మైత్రి సుధా, ఎఎన్ఎం రహీనా బేగం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు ఆత్మరక్షణపై సిడిపిఒ నాగవేణి భరోసా కల్పించారు. బాలికల ఆత్మరక్షణ, పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని భరోసా నింపారు. వ్యక్తిగత పరిశుభ్రతను తప్పక పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఇఒ త్యాగరాజు, సూపర్వైజర్ శ్వేతా రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కెవిపల్లి : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శేషగిరి బాబు

రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు : ఎస్ఇ



విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్ఇ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల కేంద్రంలోని బి.కొత్తకోటలో గురువారం విద్యుత్ ఎస్ఇ కృష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 28 సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ఉత్తర్వులు వచ్చాయని, ఒక్కొక్క నియోజవర్గంలో రెండు సబ్‌స్టేషన్లను, సబ్ స్టేషన్‌కు రూ.2.50 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అందులో భాగంగా మండలంలో ఇందిరమ్మ కాలనీలో ఒకటి, దిమ్మెమీదపల్లి వద్ద మరొకటి మంజూరైనట్లు పేర్కొన్నారు. 12 హెచ్.పి ఉన్న రైతులకు ఒక గంట 90 యూనిట్లు వస్తుందని, ట్రాన్స్‌కో నందు ఉద్యోగులు ఖర్చుతో లెక్కలేసుకుంటే ఒక్కో యూనిట్‌కు రూ.7.50 పైసలు వరకు ఖర్చు వస్తున్నట్లు తెలిపారు. ఆ మొత్తాన్ని 2004 నుంచి సబ్సిడీ కింద ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. మీటర్లు బిగించడం వల్ల ఎటువంటి అపోహ పడవద్దని, తక్కువ ఖర్చు చేసే రైతులకు సబ్సీడి నగదును అకౌంట్లలోకి జమ చేసేందుకే మీటర్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గృహ నిర్మాణ దారులకు ఉచితంగా విద్యుత్ మీటర్లను ఇస్తున్నామని ఎస్ఇ తెలిపారు. కార్యక్రమంలో డిఇ రాజశేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎడి రుక్మానంద బాబు, ఎఇ గిరిధర్ పాల్గొన్నారు.



ప్రాజెక్ట్ ఎక్స్ పో కు హాజరైన విద్యార్థులు

'కెఎస్ఆర్ఎం'లో ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ప్రజాశక్తి కడప అర్బన్

నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఐయుసిఇఇ స్టూడెంట్స్ చాప్టర్, కళాశాల ఇసిఇ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రోలిఫిక్ 2క23 ప్రాజెక్టు ఎక్స్‌పో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా బిటెక్ చివరి సంవత్సరం (ఇసిఇ) విద్యార్థులు ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి మాట్లాడుతూ ఈ రకమైన ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు రోజువారి సమస్యలపై అవగాహన సామర్థ్యాన్ని పెంచడమేగాక, వారి వినూత్న ఆలోచనకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుత 21వ శతాబ్దం వినూత్న ఆలోచనలు కలిగిన మేధావులకు మంచి తరునమని, సమాజంలో ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకోవడానికి, దేశాభివృద్ధికి, దోహదపడుతుందని పేర్కొన్నారు. విశ్లేషించడానికి, సమస్యను బాగా అర్థం చేసుకోవడానికి, పరిశోధనలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునే సిద్ధాంత సామర్థ్యాలు సరిపోవని, విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా తయారు కావాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఈసీఈ విభాగాధిపతులు డాక్టర్ జి. హేమలత, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సహాచార్యులు ఆర్. వి.శ్రీహరి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గర్భిణులు ప్రతినెలా తప్పక పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య, అంగన్ వాడీ శాఖలు అందిస్తున్న సేవలను, పథకాలను పొందాలని వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా సూచించారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమాంధ్ర బిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ క్రిష్ణమ్మ, సూపర్‌వైజర్స్ వర ప్రసాద్, చంద్రకళ, స్టాఫ్ నర్సులు విజయమ్మ, సరోజ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పులివెందుల రూరల్ : నియోజకవర్గం సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన కొమ్మా లక్ష్మీకాంతమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ.3 లక్షల ఇరవై వేల చెక్కును గురువారం వైయస్ భాస్కర్‌రెడ్డి ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు నరసారెడ్డి ఉన్నారు.

పార్మేటివ్ పరీక్ష కేంద్రాల పరిశీలన

వేంపల్లె : జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష కేంద్రాలను రాష్ట్ర విద్యా పరిశోధన రాష్ట్ర అసెస్ మెంట్ సభ్యుడు గంగరాజు పరిశీలించారు. మండలంలోని తాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆయన వెంట లిప్ మానిటరింగ్ అధికారి చెరుకూరి శ్రీనివాసులు, దస్తగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పులివెందుల టౌన్ : మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ తహశీల్దార్ సివి ప్రభాకర్‌రెడ్డి వితరణతో గురువారం పులివెందుల ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు , బిస్కెట్లు, పంపిణీ చేశారు. ఆయన మనవడు హయాన్స్ పుట్టినరోజు పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులకు అందజేశారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఇఒ

పాఠశాలలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ మహిళా పాఠశాలను ఎంఇఒ రంగనాథయ్య, మండల వైద్యాధికారి మనోజ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలను, మరుగుదొడ్లను చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రత గురించి ఆరా తీశారు. మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. నాడు నేడు పనుల స్థితిగతుల గురించి అధ్యయనం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందించాలని తెలిపారు. బియ్యం గుడ్లు తదితర వాటి గురించి ప్రధానోపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించకుండా ఉండినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్కూళ్లకు విద్యార్థులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుక పోతామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనం ఆరోగ్య స్థితిగతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే విషయం గురించి ఆరాదీశారు. ప్రతి ఒక్కరూ బాగా చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వంద ఉత్తీర్ణత సాధించి ఎక్కువ మంది ఐఐఐటికి ఎంపికయ్యేందుకు శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.2.15 లక్షలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల పరిధిలోని అనంతపురం గంగమ్మగుడి హుండీ లెక్కింపును ఆలయ చైర్మన్ సామాల నర్సింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు, సిఐ జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండి ఆదాయం రూ.2.15 లక్షలు వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి రవీంద్రరాజు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు, సుబ్బయ్య, అర్చకులు రెడ్డిశేఖర్, వేమయ్య, గంగన్న, శివశంకర్ రెడ్డి, అంగడి రమణ, సిబ్బంది మార్కండేయ రత్నమయ్య, నాగేశ్వరమ్మ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-రామసముద్రం

మదనపల్లి కేంద్రంలో స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాబ్‌మేళాను నిర్వహిస్తోంది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా ఆధ్వర్యంలో జరగనుంది. ప్రముఖ ప్రైవేటు కంపెనీలోని ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నాయి. జిల్లా స్థాయిలో ఉన్న నిరుద్యోగులకు అనుకూలంగా స్థానికంగానే ఈ జాబ్‌మేళాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మదనపల్లిలో శుక్రవారం మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఈ జాబ్‌మేళా ప్రారంభం కానుందని, పరిధిలోని సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు నిర్ణీత సమయానికి ఇంటర్వ్యూ ప్రాంగణానికి చేరుకోవాలని ఎంపిడిఒ సురేష్ బాబు తెలిపారు.

వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీలకు అన్యాయం

ప్రజాశక్తి-కలికిరి

ముస్లిం మైనార్టీలను వైసిపి ప్రభుత్వం మోసం చేస్తోందని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి షేక్ హనీఫ్ తెలిపారు. టిడిపి ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబు నాయుడు ముస్లిం, మైనార్టీలకు సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం కుంటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. రంజాన్ తోఫా పేరుతో పండుగలకు నిత్యావర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తోందన్నారు.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రెడ్డివారిపల్లి పంచాయతీ, యర్రాతివారిపల్లి సమీపంలో గురువారం తెల్లవారు జామున ముష్టూరు పంచాయతీ చల్లావారిపల్లెకు చెందిన ఎం.మహమ్మద్‌రఫీ(42) రోడ్డుపై నడుచు కుంటూ మదనపల్లికి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించటంతో వారు సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు వివరించారు. మృతుడు మతిస్థిమితం లేని వాడని, అతను తరచూ చల్లావారిపల్లి నుండి మదనపల్లెకు కాలినడకన వెళుతూ తిరిగి సాయంత్రం కాలినడకతోనే ఇంటికి వచ్చేవారని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున ఇంటి నుండి అతను బయలుదేరి వెళ్లారని యర్రాతివారిపల్లి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతను సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ఈ సంఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు మొగల్ సలీం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అత్తింటివారి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లెలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు.. నీరుగట్టువారిపల్లె, సాయిరాంవీధిలో నివాసముంటున్న ఎం.దేవకి, ఎం.రామాంజులుల కుమార్తె ఎం.హేమలతను సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం, రెడ్డివారిపల్లెకు చెందిన కె.నాగేంద్రకుమార్, సుగుణమ్మల కుమారుడు కె.నవీన్‌కు ఇచ్చి మే 25, 2022న వివాహం జరిపించారు. వివాహ సమయంలో కట్నం కింద 250 గ్రాముల బంగారం, రూ.4 లక్షలు నగదు ఇచ్చారు. వివాహమైన నెల రోజులపాటు వీరి కాపురం సజావుగానే సాగిందన్నారు. కాగా నవీన్ కుమార్ చెన్నైలోని ఓ పబ్‌లో జాబ్ చేసేవాడని, తాను విధులకు వెళ్తున్నానని చెప్పి హేమలతను నీరుగట్టువారిపల్లెలో ఆమె నివాసంలో వదిలివెళ్ళాడు. వెళ్లినప్పటి నుండి హేమలతకు ఫోన్ చేయకపోగా వరకట్న వేధింపులు మొదలు పెట్టాడన్నారు. అదేవిధంగా అత్తవారింటికి వెళ్ళినప్పుడు అత్త, మామ, ఆడపడుచు వేధించేవారన్నారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం హేమలతను చెన్నై నుండి నవీన్ తీసుకొచ్చి మదనపల్లి ఆర్‌టిసి బస్టాండ్ వద్ద వదిలి వెళ్లిపోగా తల్లిదండ్రులు తమ ఇంటికి తీసుకొచ్చారు. తన బాధలను తల్లిదండ్రులతో చెప్పుకోలేక గురువారం ఉదయం హేమలత నిద్ర మాత్రలు మింగి, వాస్మాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

8 మంది పేకాటరాయళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కెవిపల్లి

మండల పరిధిలోని గ్యారంపల్లి పంచాయతీ పరిధిలో పేకాట శిబిరంపై దాడులు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిబ్బందితో దాడులు చేసి ఎనిమిది 8 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.14,860 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు పేర్కొన్నారు.





మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, జిందాల్ ఎమ్‌డి

15న జిల్లాకు సిఎం రాక

- ఉక్కు పరిశ్రమకు భూమిపూజ
-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, జిందాల్ ఎమ్‌డి

ప్రజాశక్తి జమ్మలమడుగు రూరల్

మండలంలోని సున్నపురాళ్లపల్లె సమీపంలోని కన్నలీర్థం వద్ద ఏర్పాటు చేయనున్న ఉక్కు పరిశ్రమకు ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. సున్నపురాళ్లపల్లె వద్ద ఇదివరకే వేసిన వైఎస్ఆర్ స్టీల్ ప్లాంట్ శిలాఫలకం వద్దకు గురువారం కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎపి హైగ్రేడ్ స్టీల్ ఎమ్‌డి ఎస్.షన్మోహన్, జమ్మలమడుగు ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వైఎస్ఆర్ స్టీల్ ప్లాంట్ శిలాఫలకం ప్రదేశం, ఎడమ వైపున ఎపి హైగ్రేడ్ స్టీల్ ప్లాంట్ పేరుతో శిలాఫలకం వేయనున్నారు. అందుకు భూమిపూజ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తారని కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. రెండు హెలిప్యాడ్‌లు వేయాలని, 500తో ముఖ్యమంత్రి కూర్చొని అధికారులతో సమీక్ష చేసేందుకు జర్మన్ హ్యాంగర్ టెంట్ వేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఈ నెల 16 నుంచి అమలులోకి రావడంతో బహిరంగ సభ ఉండక పోవచ్చని సమాచారం. గతంలో వైసిపి అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలలో ఉత్పత్తి జరుగుతుందని చెప్పిన్నట్టుగానే ఆరు నెలల్లో అయితే శంకుస్థాపన చేసి నాలుగో సంవత్సరంలో అదే ప్రదేశం వద్ద మరో కంపెనీతో శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కార్యక్రమంలో డిఎస్‌పి నాగరాజు, తహశీల్దార్ తిరుపతయ్య, సిఐ సదాశివయ్య, సర్వేయర్ హరి, అధికారులు పాల్గొన్నారు.

మోగిన ఎన్నికల నగారా



16న మండలి నోటిఫికేషన్
23 వరకు నామినేషన్ల స్వీకరణ
మార్చి 13న పోలింగ్, 16న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్రంలో శాసనమండలి ఎన్నికల నగారా మోగింది. మూడు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలును విడుదల చేసింది. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల, మార్చి 13న పోలింగ్, మార్చి 16న కౌంటింగ్ నిర్వహించనుంది. మార్చిలో ఐదుగురు ఎంఎల్‌సిలకు పదవీ కాలం ముగియనుంది. శాసనమండలి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. గతేడాది నవంబర్ నుంచే ఎన్నికల వేడి ఊపందుకుంది. జిల్లా అధికార యంత్రాంగం ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్రంలోని ఐదు ఎంఎల్‌సి స్థానాల్లో మూడు పట్టభద్ర, రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల ఎన్నికలకు తెరలేచింది.

ఎన్నికల నిర్వహణ స్థానాలివే!

పశ్చిమ రాయలసీమ పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మార్చిలోపు పట్టభద్ర, ఉపాధ్యాయ మండలి ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. పట్టభద్రుల నియోజకవర్గం కింద కడప-కర్నూలు-అనంతపురం, ఉపాధ్యాయ నియోజకవర్గం కింద కడప-అనంతపురం-కర్నూలు నియోజకవర్గాలకు అభ్యర్థుల నామినేషన్ చేసుకోవాలని పేర్కొంది.

ఆర్నెళ్లుగా ఆశావహుల ప్రచారం

కడప-కర్నూలు-అనంతపురం పట్టభద్ర ఎంఎల్‌సి స్థానానికి పలువురు అభ్యర్థులు పోటాపోటీ ప్రచారం పర్వంలో నిమగ్నమయ్యారు. ఉపాధ్యాయ పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానానికి అధికార, ప్రతిపక్ష పార్టీల మద్దతుతో ఆర్నెళ్లుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు పలువురు నిరీక్షిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన అనంతరం పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కత్తినర సింహారెడ్డికి యుటిఎఫ్, ఎస్‌టియుకు నాయకత్వం భేషరతుగా మద్దతు ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో ముందంజలో సాగిపోతున్నట్లు తెలుస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తుండడం తెలిసిందే. వీరికి పోటీగా అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను బరిలోకి దించడంలో తలమునకలుగా ఉన్నాయి. ఓటర్ల నమోదు దగ్గర నుంచి ఎన్నికల ప్రచారపర్వం వరకు ఏతరహాలో సిద్ధమవుతున్నారో తెలుస్తోంది.

ఎన్నికల బరిలో ఎవరెవరు?

గత ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస గోపాల్‌రెడ్డి గెలిచినా ఆయనపై వ్యతిరేకత పెల్లుబుకిన నేపథ్యంలో వైసిపి ఆత్మరక్షణలో పడిపోయింది. ఆయన కుమారుడు రవీంద్రారెడ్డిని రంగంలోకి దించింది. టిడిపి తరుపున భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని బరిలోకి దించింది. వీరిద్దరికీ పిడిఎఫ్ తరుపున అనంతపురం జిల్లాకు చెందిన పోతుల నాగరాజు నుంచి గట్టి సవాల్ ఎదురు కానున్నట్లు పరిశీలకుల అంచనా. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి బరిలో నిలవడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులుగా ఎవరిని బరిలో నిలపాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రతిపక్ష పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల గోదా నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. అధికార వైసిపి ఇద్దరు యూనియన్ నాయకుల పేర్లను పరిశీలిస్తోంది. వీరిలో ఎవరి వైపు మొగ్గాలనే ఆలోచనలు సాగిస్తోంది. గతేడాది నవంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు నుంచి అధికార, ప్రతిపక్ష, పిడిఎఫ్ అభ్యర్థులు ఎన్నికల గ్రౌండ్‌వర్క్ నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఒకవైపు అధికార, ప్రతి పక్ష పార్టీ తరుపున కార్పొరేట్ శక్తులు, మరోవైపు పిడిఎఫ్ తరుపున యూనియన్ నాయకులు హోరాహోరీగా తలపడుతున్న నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

- కోడ్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం
- కలెక్టర్ వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కేంద్ర ఎన్నికల కమిషన్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జెసి సాయి కాంత్ వర్మ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, కలెక్టర్ విసి ద్వారా ఆర్‌డిఒ, తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే ఎన్నికలను కూడా పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల విధులకు నియమించిన అధికారులందరూ తప్పకుండా శిక్షణకు హాజరుకావాలన్నారు. లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ సిబ్బందిని వారి సొంత మండలంలో కానీ, వారు విధులు నిర్వహించే మండలానికి కానీ.. ఎన్నికల విధులు కేటాయించకూడదన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల మోడల్ కోడ్ నియమావళిని తూచా తప్పక అందరూ పాటించాలన్నారు. రాజకీయ నేతల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. కోడ్ అమలులో ఉంటుందని ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని ఆదేశించారు.

కేంద్ర బడ్జెట్‌పై బ్లాక్‌డే

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రతులు దగ్ధం
నిధులు తగ్గిస్తే రైతు ఆదాయం ఎలా పెరుగుతుంది?
మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాలి
అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకుల డిమాండ్

ప్రజాశక్తి కడప అర్బన్



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గిస్తే రైతుల ఆదాయం ఎలా రెట్టింపు అవుతుందని వ్యవసాయ, రైతు, కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నించారు. వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు చూపని కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ గురువారం కేంద్ర ప్రభుత్వ కార్యాలయం బిఎస్ఎన్ఎల్, పోస్ట్ ఆఫీస్ ఎదుట బ్లాక్ డే నిర్వహించారు. కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శులు దస్తగిరి రెడ్డి, ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కోత పెట్టడం దారుణమని విమర్శించారు. రైతులు రైతు సంఘాలు కోరుతున్న విధంగా ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవని విమర్శించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతులను మోసగించారని అన్నారు. మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయడం వంటి ప్రతిపాదనలు లేకపోగా ఉన్న ప్రభుత్వ కొనుగోలు సంస్థలను మూసివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేయడం దుర్మార్గమన్నారు. 2022 -23 బడ్జెట్లో పీఎం కిసాన్ నిధికి రూ.12,950 కోట్లు ఉంటే 10,787 కోట్లకు తగ్గించారని తెలిపారు. వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించి వ్యవసాయ సంక్షోభం ఏ రకంగా నివారిస్తారని ప్రశ్నించారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు ఇస్తున్నారని, ఇది ఏమాత్రమూ చాలడం లేదని వాపోయారు. వ్యవసాయ సాగు ఖర్చులు రెట్టింపు అయ్యాయని, బడ్జెట్లో పీఎం కిసాన్ పథకం పథకాన్ని కూడా రెట్టింపు చేయాలని వారు తెలిపారు. ఓ పక్కన లక్షలాది మంది రైతులు ఆత్మహత్య పరంపర కొనసాగుతూ ఉందని పేర్కొన్నారు. మరోపక్క స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సీటు ప్లస్ 50 మద్దతు ధరలను ఇస్తామని ప్రకటించిన మోడీ ఈ బడ్జెట్లో ఆ ఊసే ఎత్తలేదన్నారు. ఎరువులపై సబ్సిడీ గతం కంటే రూ.50 వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ధాన్యం సేకరణ 2023 ఎఫ్‌సిఐకి రూ. 2,14,696 కోట్లు కేటాయించగా ఇప్పుడు రూ.1,37,200 కోట్లు తగ్గించారని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా గతంలో రూ.89.400 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో రూ.9. 067.85 కోట్లు తగ్గించారని పేర్కొన్నారు. కార్మికుల కోర్కెల కు ఈ బడ్జెట్ ఎటువంటి పరిష్కారం చూపలేదన్నారు. బిజెపి విధానాలు కార్పొరేట్ శక్తుల అభివృద్ధి కోసమేనని చెప్పారు. క్రూరమైన రైతు, కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నిరసిస్తూ బ్లాక్ డే పాటించామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, సిఐటియు జిల్లా నాయకులు రామ్మోహన్, పాపిరెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు ఓబులేసు, మనోహర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, తిమ్మయ్య పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మన రాష్ట్రానికి అన్యాయమే జరిగిందని సిపిఎం నాయకులు సత్యనారాయణ అన్నారు. గురు వారం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గురువారం బడ్జెట్‌పై జీవో ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పక్కీరయ్య, శేఖర్, నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

ప్రజాశక్తి - కడప

విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కలిగిన, స్వయంప్రతిపత్తి పొందిన జిల్లాలోని ఏకైక డిగ్రీ కళాశాల ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని ప్రధాన ఆచార్యులు డా.జి రవీంద్రనాథ్, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య అన్నారు. బుధవారం కళాశాలలోని అధ్యాపకులు కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డిగ్రీ కళాశాలలోని కోర్సులపై కరపత్రాల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లెఫ్టినెంట్ మాట్లాడుతూ క్రమశిక్షణ, దేశభక్తి విద్యార్థులలో పెంపొందించడం తోపాటు యూనిఫాం ఉద్యోగాలయిన పోలీస్, ఆర్మీ ఉద్యోగాలలో చేరడానికి ఉపయోగపడే ఎన్‌సిసి బి, సి సర్టిఫికెట్లను అందించే యూనిట్లు కళాశాలలో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు హరిప్రసాద్, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు జయ్ కుమార్, శివరాం, తెలుగు అధ్యాపకులు చెన్నకేశవ రెడ్డి పాల్గొన్నారు.

భూ పంపిణీ చేపట్టాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్

భూమిలేని నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎన్. వీరయ్య డిమాండ్ చేశారు. ఆయన పోరుమామిళ్ల లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా గురువుతున్నాయని, వాటిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. భూమి,, వ్యవసాయ పొలం ఒక సెంటు కూడా లేని పేదలు పోరుమామిళ్లలో ఉన్నారన్నారు. ఎందరో పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస పోతున్నారని తెలియజేశారు. మండలంలోని నాగలకుంట్ల గ్రామ పంచాయతీలోని సంచర్లలో గ్రామ పొలంలో సర్వేనెంబర్ 360లో, సిద్ధవరం, పులివీడు, చల్లగిరిగేళ్ళ లో జెడ్‌హెచ్‌డి భూమి, ముసలిరెడ్డి పల్లె ప్రాంతంలో ప్రభుత్వ భూములు గుర్తించి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు పదేళ్ల కిందట ఒక అసైన్మెంట్ కమిటీ జరిగిందని, ఇంత వరకు కమిటీ ఊసే లేదని వాపోయారు. దీనివల్ల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి- కడప సిటీ



మాట్లాడుతున్న ఎన్. అశ్విని

మహిళలపై లైంగిక వైధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌స్టాప్ సెంటర్ అధికారి ఎన్. అశ్విని పేర్కొన్నారు. గురువారం నగరంలోని మరియాపురంలో సెయింట్ జోషఫ్ పాఠశాలలో 'మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం - నిషేధం -పరిహారం' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాలైన వైస్సార్ సంపూర్ణ పోషణ, బాలల పరిరక్షణ పథకం, నిర్భయ చట్టం, దిశా చట్టం, సఖీ సెంటర్, సుకన్య సమృద్ధి యోజన వాటిపై విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలు, లైంగిక, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, గృహహింస, అపహరణ, వెట్టి చాకిరీ వంటి నేరాలకు గురైనప్పుడు వన్ స్టాప్ సెంటర్ (సఖీ-దిశా) సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఆపద సమయం మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, పోలీస్ హెల్ప్ లైన్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 112 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జ్యోతి, పి.వి.సునీత, సునీత, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

హోమ్ గార్డులు ఆరోగ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

హోమ్‌గార్డులు తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని హోమ్‌గార్డ్స్ కమాండెంట్ మహేష్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో గురువారం హోమ్‌గార్డ్స్ పరేడ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్‌గార్డులు, పోలీస్ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినపుడు వెంటనే సబ్ డివిజన్ హోమ్‌గార్డు ఇన్‌ఛార్జులకు కానీ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌కు కానీ సమస్య ఎదురైనప్పుడు ఆర్ఐ ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. హోమ్‌గార్డులు కొన్ని సమస్యలను కమాండెంట్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు తెలియజేసి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

గ్రంథాలయాల ఆధునికీకరణకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి - కడప అర్బన్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునీకరణ చేయాలనే లక్ష్యంతో బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేశామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉషారాణి పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ఆమోదం కోసం గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎస్. అమీరుద్దిన్ బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు కోసం రూ.11.30 కోట్లు, కొత్త భవనాల నిర్మాణం కోసం రూ.5 కోట్లు, గ్రంథాలయ మరమ్మతుల కోసం రూ.20 లక్షలు, ఫర్నిచర్ కోసం రూ. 20 లక్షలు, కొత్త పుస్తకాల కొనుగోలు కోసం రూ. 1. 50 కోట్లు, కంప్యూటర్లు కొనుగోలు కోసం రూ.75 లక్షలు, వేసవి శిక్షణా కార్యక్రమాల కోసం రూ.30 లక్షలు కేటాయింపులు చేస్తూ ప్రతిపాదనలు తయారు చేశామని చెప్పారు. జిల్లా లోని గ్రంథాలయాల కోసం కంప్యూటర్స్ కొనుగోలు కోసం కమిటీలు వేశామన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దిన్, జిల్లా ఆడిట్ అధికారి మంజుల వాణి, జిల్లా ఉప విద్యా శాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ సిహెచ్.జ్యోతి పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

కాశినాయన : గ్రామాల్లోని గర్భిణులు వైద్యాధికారుల సూచనల మేరకు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తప్పక నెల నెలా పరీక్షలు చేయించుకోవాలని బద్వేల్ రెవెన్యూ డివిజన్ డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి చంద్రహాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 9న నర్సాపురం ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. హైరిస్కు గర్భిణులు ప్రతినెలా తప్పక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఆరోగ్య పరిరక్షకురాలు నాగమణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలించుకుందాం

ప్రజాశక్తి- వల్లూరు

రాష్ట్రానికి పట్టిన ఖర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం వల్లూరు మండలంలోని కొట్లూరు గ్రామంలో నియోజకవర్గ పుత్తా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు ప్రజలతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కడా లేని విధంగా పెరిగాయని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు టి రాఘవరెడ్డి, ఎల్ఎన్. రెడ్డి, కృష్ణారెడ్డి, దివాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సునీల్ రెడ్డి, రామచంద్రారెడ్డి మధుసూదన్, మండల తెలుగు యువత అధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి, హరికృష్ణ, నాగిరెడ్డి సుబ్బరామిరెడ్డి, చిట్టిబాబు, సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకపోవడం దారుణం

కడప : ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు 9వ తేదీ అవుతున్నా ఇంకా జీతాలు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్య క్షుడు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్ర ప్రభు త్వమూ 9వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో లేదని అన్నారు. 'నేను ఉన్నాను.. నేను విన్నాను' అనే జగన్మోహన్ రెడ్డి ఎందుకు జీతాలు ఇవ్వడంలో ఇంత ఆలస్యం చేస్తున్నారో ప్రజల కు అర్థం కావడం లేదన్నారు. సకాలంలో జీతాలు రాక చే బదులు కోసం అందరి వద్దకు వెళ్ళవ లసి వస్తుం దని చిన్నచిన్న ఉద్యోగస్తులు బాధపడుతున్నారని, సకాలంలో జీతాలు వేసి ఆదుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కార్యదర్శి సూర్యుడు పాల్గొన్నారు.

చేనేత ఉత్పత్తులను ఆదరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు దర్పణం పట్టే చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచి చేనేత కార్మికుల కళను, వారి ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించాలని కలెక్టర్ వి.వి జయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నగరంలోని నేఖ్ నామ్ ఖాన్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను కలెక్టర్, ఎపి పద్మశాలియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్ పర్సన్ జింక విజయలక్ష్మితో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ళుగా మగ్గం వృత్తిని, సంప్రదాయ కళనే నమ్ముకుని జీవించే చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోవిధాలుగా బాసటగా నిలిచిందన్నారు. హాండ్ లూమ్, హ్యాండి క్రాఫ్ట్ (జౌళి, హస్తకళలు) ఉత్పత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయోజనాలను చేకూర్చే ఈ-మార్కెటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా నాణ్యతతో కూడిన ఉత్పత్తి, మార్కెటింగ్, పేమెంట్ బ్రిడ్జి అనే మూడు ప్లాట్ ఫాముల ద్వారా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ వస్త్ర ప్రదర్శన, విక్రయ శాలల్లో పలు ప్రాంతాలకు చెందిన మొత్తం 30 చేనేత సంఘాలు పాల్గొన్నాయన్నారు. మంగళగిరి, వెంకటగిరి జరీ, చీరాల, మచిలీపట్నం, కడప, ఉప్పాడ, ధర్మవరం, పోచంపల్లి, సిద్దిపేట కాటన్, పెదాపురం, కుప్పడం, శ్రీకాకుళం ఖాదీ మొదలైన ప్రాంతాల్లో తయారు చేసిన వస్త్రము ఒకే వేదికలో విక్రయిస్తున్నారని చెప్పారు. కడప నగర నడిబొడ్డున అధునాతన వసతులతో అందరినీ ఆకట్టుకునేలా వారం రోజుల పాటు సంప్రదాయ చేనేత వస్త్ర అమ్మకాలుంటాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ధర్మ చంద్రారెడ్డి, బి.చంద్ర మౌళి, హ్యాండ్ లూమ్స్ శాఖ రీజనల్ డైరెక్టర్ రాజారావు, ఏడీ భీమయ్య, డిసిసిబి సిఇఒ ఆప్కో డిఎం ప్రసాద్, జిల్లా చేనేత సహకార సంఘాల సభ్యులు, ఉత్పత్తిదారులు, అప్పరాజుపేట వీవర్స్ సొసైటీ అధ్యక్షులు కేతినేని శివ కేశవ్, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కడప అర్బన్




బహుమతి అందుకుంటున్న విద్యార్థి బ్రాహ్మణి

నగరంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ప్రదానోత్సవానికి జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షులు పాఠశాల అధినేత ఎం. వివేకానంద రెడ్డి హాజరై విజేతలకు బమహుతులు అంద జేశారు. క్రీడల్లో గెలుపొందిన 500 మంది విద్యార్థులు బహు మతులతోపాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. పాఠశాలలో రెండోతరగతి చదువుతున్న ఎం. బ్రాహ్మణి అనే విద్యార్థి పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించింది. గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని ఆమెకు పాఠశాల అధినేత అందేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యాన లక్ష్యాలు సాధించాలి

- ఉద్యాన సలహా మండలి రాష్ట్ర చైర్మన్ ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్



ఉద్యాన శాఖ సమావేశంలో చైర్మన్ ప్రసాద్ రెడ్డి

ఉద్యానవన లక్ష్యాలను సాధించాలని ఉద్యాన సలహా మండలి రాష్ట్ర చైర్మన్ ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఉద్యాన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 250 ఎకరాల్లో పట్టుపురుగులు సాగు చేయాల్సి ఉండగా 180 ఎకరాల్లో సాగు చేయడం అభినందనీయమన్నారు. మార్చిలోపు మిగిలిన లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమల ఇన్చార్జి అధికారి శ్రీనివాసులు రెడ్డి, అధికారులు రామ శివ, నాగేశ్వరరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, పట్టు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న కల్యా సుధాకర్

కడప : రోడ్డు విషయమై గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో తొగట వీరక్షత్రియ కులస్తుడు, నేత కార్మికుడైన శిబ్యాల లక్ష్మీనారాయణ ఎంఎల్ఎ షానవాజ్‌బాషను ప్రశ్నించి నందుకు అతని బంధువులపై దాడి చేశారని, తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని కడప జిల్లా తొగటవీరక్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యా సుధాకర్, నాయకులు బొమ్మిశెట్టి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌తె గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శిబ్యాల లక్ష్మీనారాయణ పైన జరిగిన దాడి యావత్తు తొగటవీరక్షత్రియులపైనా, చేనేత కార్మికులపైనా జరిగిన దాడిగా పేర్కొన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే తక్షణం బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే .భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో తొగటవీరక్షత్రియ సంక్షేమ కడప నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధానకార్యదర్శి సుంకర రామచంద్రుడు, కమలాపురం యువజన నాయకుడు వేల్పుల సుబ్రహ్మణ్యం, బండి కృష్ణయ్య, ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, టేకూరి పుష్పాంగద, దొండ్ల వెంకటరమణ, కురుకుటి వెంకట సుబ్బన్న, బండారు శ్రీనివాసులు, బొలిశెట్టి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

18 నుంచి పొలతలలో ఉత్సవాలు ప్రారంభం

పెండ్లిమర్రి : రాయలసీమలోనే పేరెన్నికగన్న అతిపెద్ద శైవ క్షేత్రమైన పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 18 నుంచి మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. గురువారం కడప నగరంలోని తన కార్యాలయంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కమలాపురం ఎంఎల్ఎ రవీంద్రనాథరెడ్డి ఆలయ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి రాజగోపాల్ రెడ్డి, నాగమల్లారెడ్డి, పెండ్లిమర్రి ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన వికాస్ హరికృష్ణ



లోకేష్‌తో జిల్లా నాయకులు

కడప : చిత్తూరు జిల్లా దేవరమిట్ట గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్‌ను గురువారం పాదయాత్రలో వికాస్ విద్యా సంస్థల అధినేత, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ కలిశారు. రాష్ట్ర మైనార్టీ నాయ కుడు, క్రిసెంట్ స్కూల్ కరస్పాండెంట్ జిలానిబాష కలిసి ప్రవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. గురువారం లోకేష్ పాదయాత్రలో వారు పాల్గొని తమ సమస్యలను వివరిం చారు. సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రయివేట్ స్కూల్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా హెల్త్ కార్డు ఇచ్చేలా ఆలోచన చేస్తామని చెప్పారు.

12న జిల్లా భట్రాజ సంఘం సమావేశం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా భట్రాజ సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నిడుమూడి దేవేంద్రనాథ్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓంకారం జనార్ధన రాజు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని కో- ఆపరేటివ్ కాలనీలోని సాయిబాబా గుడి దగ్గర ఉన్న ఓంకారం జనార్ధన రాజు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని భట్రాజు కులస్తులు, మండల కమిటీ సభ్యులు హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశం లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె



ఎంపికైన విద్యార్థితో పాఠశాల సిబ్బంది

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నేతి కమల్ నయన్ అండర్-17 రాష్ట్ర గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు క్రికెట్ అసోషియేషన్ సెక్రటరీ జిలాని బాషా తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన నేతి కమల్ నయన్‌ను ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అభినందించారు. ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు మచిలీపట్నంలో అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు జరుగుతున్నట్లు జిలాని బాషా తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిఇటి ప్రాన్సేస్, స్కూల్ కమిటీ ఛైర్మన్ గురుప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై తిరుగుబాటు చేయాలి

- పిడియస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి, వాటిపై రాజీలేని పోరాటాలకు సమాయత్తం కావాలని ప్రగతిశీల పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో గురువారం రెండోరోజు పిడిఎస్‌యు ఉమ్మడి కడప జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలు చేయడం విడ్డూరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని మతోన్మాద కేంద్రాలుగా తయారు చేస్తున్నాయని ఆగ్రహించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలైతే యూనివర్సిటీల్లో విజ్ఞాన శాస్త్రాల బదులు మతోన్మాద శాస్త్రాలు, జ్యోతిష్యం, మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావజాలంతో కూడుకున్న సిలబస్ వస్తుందన్నారు. స్థానికంగా 1995లో మూతపడిన పిఎంఎఫ్‌ను మళ్లీ ప్రారంభించాలని కోరారు. దీన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర సహాయ సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్రబాబు, జిల్లా కోశాధికారి జొకిశ్వర్, నాయకులు రాహుల్, పండ్రేస్, రిషి, నరేష్, సుభాషిని, కుసుమా, వైష్ణవి, జ్యోతి, ప్రశాంత్, లావణ్య, వాసంతి పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ పద్మావతికి డాక్టరేట్

ప్రజాశక్తి - ఖాజీపేట



ప్రొద్దుటూరులోని సాయి రాజరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల(సిట్)లో మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లెక్కల పద్మావతికి జెఎన్‌టియు (అనంతపురం) విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేసింది. ఆమె 'హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఫ్లో త్రూ ఎ పోరస్ ఛానల్/స్ట్రెచింగ్ షీట్ ఇన్ ద ప్రెసెన్స్ ఆఫ్ థర్మల్ రేడియేషన్ అండ్ కెమికల్ రియాక్షన్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఆ మేరకు పట్టా అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

రైతులకు మార్కెటింగ్‌పై అవగాహన ఉండాలి

- జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి

ప్రజాశక్తి - చక్రాయపేట

మామిడి తోటలను సాగు చేస్తున్న రైతులకు సీజన్‌లో జరిగే మార్కెటింగ్‌పై అవగాహన ఉండాలని, లేకపోతే నష్టపోయే ప్రమాదం ఉందని ఉద్యానవన శాఖ అధికారి సుభాషిణి తెలిపారు. మండలంలోని సురభి పంచాయతీలోని ఊటుకూరు వాండ్లపల్లెలో గురువారం మామిడి రైతులకు మార్కెటింగ్, తెగుళ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి తోటలకు సోకుతున్న చీడపురుగులను ఎప్పటికప్పుడు నిర్మూలించేందుకు మందులు పిచికారి చేయాలని సూచించారు. మామిడి తోటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే తెగుళ్ల నుంచి బయట పడేవీలుంటుందన్నారు. మామిడి కాయల సీజన్‌లో మార్కెటింగ్‌పై దృష్టి పెడితే ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం ఎంపిపి మాధవి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివప్రసాద్‌రెడ్డి, సర్పంచు శ్రీనివాసులు, ఏపి ఎంఎల్‌ఐఎపిడి మురళీధర్‌రెడ్డి, శాస్త్రవేత్త సునీతకుమారి, వైసిపి నాయకుడు బాలకృష్ణ, మండల వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖ సిబ్బంది, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

పాదయాత్ర సంకల్పం అభినందనీయం : 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

తిరుమల పాదయాత్ర సంకల్పం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. పాదయాత్రను గురవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వరద మాట్లాడుతూ తన మిత్రుడు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 450 మందితో చేసే ఆ యాత్ర ఖర్చుతో కూడుకున్నదైనా, దైనందిక జీవితంలో స్వామి వారిని చేరుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి ఇలా దర్శనభాగ్యం కలిగించడం పుణ్యకార్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటా వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాగిరెడ్డి, పుల్లారెడ్డి, మహేశ్వరరెడ్డి, రసూల్‌గౌస్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఎడ్ల బండిని ఢీకొన్న టిప్పర్

- ఇరువురికి గాయాలు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె గ్రామ సమీపంలోని గండి రోడ్డులో ఎడ్ల బండిని టిప్పర్ ఢీకొన్న సంఘటనలో ఎద్దు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. చింతలమడుగుపల్లెకు చెందిన సింగారెడ్డి ఓబులేసురెడ్డి అనే రైతు తన కుమారుడు నందకిషోర్‌రెడ్డితో కలిసి గురువారం తెల్లవారుజామున ఎడ్ల బండిలో వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎద్దు అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు బాధితుల బంధువులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.

కుమ్మరకొట్టాలులో చోరీ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని కుమ్మరకొట్టాలు గ్రామానికి చెందిన వాసుదేవరెడ్డి ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు ఓ శుభ కార్యక్రమానికి వెళ్లగా దుండగులు చోరీకి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనలో 10 తులాల బంగారు, రూ.80 వేలు నగదు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. వివాహ అవసరాల నిమిత్తం బంగారు, నగదు ఇంట్లో ఉంచామన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.

చియ్యపాడులో గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామానికి చెందిన జయరామిరెడ్డి అనే రైతుకు సంబంధించి ఎనిమిది ఎకరాల్లోని గడ్డివామి గురువారం దగ్ధమైంది. బాధితులు అందించిన విరాల ప్రకారం.. గ్రామంలోని సాయిబాబా గుడి సమీపం కలం దొడ్డిలో ఉన్న గడ్డి వామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని తెలిపారు. సమాచారాన్ని అందించినప్పటికీ అగ్నిమాపక సిబ్బంది వచ్చే సమయానికే వరిగడ్డి పూర్తిగా దగ్ధమైందని వాపోయారు. దాదాపు రూ.50వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పశువులకు మేత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పునరావాస కాలనీల్లో నాసిరకంగా పనులు

ప్రజాశక్తి - కొండాపురం

గండికోట ప్రాజెక్టు ముంపు వాసులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, అరకొరగా కేటాయించిన పునరావాస కాలనీల్లో కనీస వసతుల కల్పనలో కూడా ప్రభత్వ నిర్లక్ష్యం కనిపిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని కొండాపురం, తాళ్ళప్రొద్దుటూరు పునరావాస కాలనీలో సిమెంట్ రోడ్డు పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, దీని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు స్పందించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. కొండాపురం పట్టణానికి సంబంధించి రామచంద్రా నగర్(బి.సి.కాలనీ), శివసాయి పాఠశాల, రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం సమీపంలో పునరావస కాలనీలను ఏర్పాటు చేశారు. వీటికి సిమెంటు రోడ్ల కోసం ప్రభుత్వం కోట్లాడి రూపాయలతో టెండర్లు పిలిచి కాంట్రాక్టు



పునరావాస కాలనీలో నిర్మిస్తున్న రోడ్డు

పనులను అప్పగించారు. రామచంద్ర నగర్ కాలనీలో పనులను సదరు కాంట్రాక్టర్ అధికారుల పర్యవేక్షణ నాశిరకంగా సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు లేకుండా ఉదయం 6గంటల నుండి సిమెంటు కాంక్రీట్ పనులను చేస్తున్నారని తెలిపారు. ఇక్కడకు వచ్చిన సిమెంటు బస్తాల్లో 200ను రాత్రి వేళ తరలించినట్లు ఆరోపణలున్నాయి. తమపై అధికారులకు ఎందుకో అంత చిన్నచూపని ముంపువాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పనులు నాశిరకంగా జరుగుతున్నాయని, దీన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు ఎందుకు చర్యలు తీసుకోలేదని ముంపువాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పునరావాస కాలనీల్లో నాణ్యతతో కూడిన పనులు చేయాలని వారు కోరుతున్నారు.

పనులు నాణ్యతతో చేపడుతాం : డిఇ

పనుల నాణ్యతపై డిఇ ఉమా మహేశ్వరరావును వివరణ కోరగా.. రామచంద్రనగర్ పునరావాస కాలనీలో సిమెంటు రోడ్డు, డ్రెయినేజీ పనులకు రూ.2.61కోట్లు మంజూరైందన్నారు. ఇప్పటికి రూ.1.21కోట్ల మేర పనులు పూర్తయ్యాయని తెలిపారు. కాలనీల్లో నాణ్యతతో పనులు జరిగేలా చూస్తామని వివరించారు.

ఎంసిపి కార్డులను తప్పక తీసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ నాగరాజు

ఎంసిపి కార్డులను గర్భవతులు వైద్య సిబ్బంది వద్ద తప్పక తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హజరు పట్టిక, ల్యాబ్ నిర్వహణ, మందుల నిలువ, స్టోర్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష పథకంలో భాగంగా పరీక్షల కోసం వచ్చిన గర్భవతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు సురక్షితమని తెలిపారు. ఆయా గ్రామాల్లో విలేజి హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌ను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం అల్లాడుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, డాక్టర్ శ్రీవాణి, ఎస్‌ఒ రెడ్డయ్య, సిహెచ్‌ఒ రాముడు, సూపర్‌వైజర్ సరస్వతి, ఎంపిహెచ్‌ఒ ప్రసాద్, భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, గర్భిణులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - మైదుకూరు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని సిపిఎం, సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో గురువారం సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, సిఐటియు మండల కార్యదర్శి సుబ్బరాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు పశ్చిమ రాయలసీమ కడప, కర్నూల్, అనంతపురం శాసన మండలి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పిడిఎఫ్ ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని పోతుల నాగరాజును గెలిపించాలన్నారు. నిరోద్యోగ పట్టభద్రులు అందరూ తమ అమూల్యమైన ఓటును నాగరాజుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రస్తుతం శాసన మండలిలో పిడిఎఫ్ అభ్యర్థులు లక్ష్మణరావు, బాలసుబ్రమణ్యం, ఐ.వెంకటేశ్వరరావు, షేక్ సాబ్జి, ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మిక, విద్యార్థి నిరుద్యోగ సమస్యల పై అలుపెరుగని నిరంతరం పోరాటం సాగిస్తున్నారన్నారు. మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ పోతుల నాగరాజును కూడా మండలికి పంపితే ఉపయోగమన్నారు. కార్య క్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాయప్ప, మద్దుం, భీముడు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రూ.10కే రాగిముద్ద, పప్పు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఏడాదిగా రూ.10కే రాగిముద్ద, పప్పు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ కొనసాగిస్తున్నారు. ప్రజలకు సేవ చేయాలని సంకల్పం ఉంటే ఏ విధంగానైనా చేయవచ్చునని ఆయన నిరూపిస్తున్నారు. పులివెందుల పట్టణవాసులకు రుచికరమైన, నాణ్యమైన రాగి ముద్ద, పప్పు, చెట్నీ, మజ్జిగ, మినరల్ వాటర్ అందిస్తూ అందరి మన్నలను పొందితున్నారు. కార్యక్రమాన్ని కడప పార్లమెంటు సభ్యులు ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో మధ్యాహ్నం 12:30 నుండి 2 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వరప్రసాద్ సేవలను పలువురు కొనియాడుతున్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పులివెందుల రూరల్ : నియోజకవర్గం సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు గ్రామానికి చెందిన కొమ్మా లక్ష్మీకాంతమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ.3 లక్షల ఇరవై వేల చెక్కును గురువారం వైయస్ భాస్కర్‌రెడ్డి ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు నరసారెడ్డి ఉన్నారు.

ప్రతి నెలా పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గర్భిణులు ప్రతినెలా తప్పక పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య, అంగన్ వాడీ శాఖలు అందిస్తున్న సేవలను, పథకాలను పొందాలని వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా సూచించారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమాంధ్ర బిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ క్రిష్ణమ్మ, సూపర్‌వైజర్స్ వర ప్రసాద్, చంద్రకళ, స్టాఫ్ నర్సులు విజయమ్మ, సరోజ పాల్గొన్నారు.

రథయాత్రలో సతీష్‌రెడ్డి

చక్రాయపేట : స్థానిక శ్రీవెంకటేశ్వర స్వామి, రాచరాయల స్వాముల వీరభద్ర స్వామి దేవస్థానం నుంచి మొదలైన రథయాత్రలో మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, సింగారెడ్డి వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈనెల 1న ప్రారంభమైన ఈ రథయాత్ర మండలంలోని ఆయా గ్రామాల్లో విజయవంతంగా కొనసాగుతున్నట్లు ఆలయ చైర్మన్ ఓబుల్‌రెడ్డి, సభ్యులు చక్రపాణిరెడ్డి, రామాంజనేయులురెడ్డి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సతీష్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ కర్నాటి హరినాథరెడ్డి పాల్గొన్నారు.

పార్మేటివ్ పరీక్ష కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - వేంపల్లె

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన పార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష కేంద్రాలను రాష్ట్ర విద్యా పరిశోధన రాష్ట్ర అసెస్ మెంట్ సభ్యుడు గంగరాజు తనిఖీ చేశారు. మండలంలోని తాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు సలహాలిచ్చారు. ప్రతి విద్యార్థి పార్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలను రాసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట లిప్ మానిటరింగ్ అధికారి చెరుకూరి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దస్తగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న వైసిపి ప్రభుత్వం

ప్రజాశక్తి - ముద్దనూరు

రాష్ట్రాభివృద్ధి చేయకుండా వైసిపి ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నారెడ్డిపల్లెలో గురువారం ఆయన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాద్రి, మురళి, పెద్దయ్య, సాగర్, ఉదయ్ కిరణ్, కృష్ణయ్య, రాజశేఖర్, సురేష్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

పులివెందుల టౌన్ : మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ తహశీల్దార్ సివి ప్రభాకర్‌రెడ్డి వితరణతో గురువారం పులివెందుల ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు , బిస్కెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సివి ప్రభాకర్ రెడ్డి మనవడు హయాన్స్ పుట్టినరోజు పురస్కరించుకొని వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులకు అందజేశారు. వైద్య అధికారి లక్ష్మీ ప్రియ, మానవతా చైర్మన్ డివి కొండారెడ్డి, మానవతా సభ్యులు హరిచంద్రా రెడ్డి, రాఘవరెడ్డి, రామ్మోహన్, నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బ రా యుడు, నారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో వెలుగులోకి అవకతవకలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మితమవుతున్న గృహాలపై కలెక్టర్ ఆదేశాలతో జిల్లా హౌసింగ్ పిడి కృష్ణయ్య బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా చాలా అవకతవకలు బయట పడ్డాయి. ఆ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీర్లు తప్పుడు రికార్డులను సృష్టించారని పరిశీలనలో తేలింది. దాదాపు 70 నుండి 80 గృహాలకు సంబంధించి తప్పుడు రికార్డుల ద్వారా సుమారు రూ.50 లక్షలు ప్రభుత్వం నుండి తీసుకున్నారు. మరి ఆ డబ్బును లబ్ధిదారుల ఖాతాలో వేశారా? లేదా? అని తెలియాల్సి ఉంది. వివరాల్లోకి వెళితే.. బిబిఎల్ స్టేజీలో ఉన్న ఇళ్లను బిఎల్ స్టేజీలోనూ, బిఎల్ స్టేజీలో ఉన్న వాటిని ఆర్ఎల్ స్టేజీలోనూ, ఆర్ఎల్ స్టేజీలో ఉన్న ఇళ్లను ఆర్సి స్టేజీలో ఉన్నట్లు రికార్డులను చూపారని తేలింది. జిల్లా హౌసింగ్ పిడి కృష్ణయ్య పూర్తి నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. కలెక్టర్ హౌసింగ్ అధికారులను, సచివాలయ ఇంజనీర్లను, మున్సిపల్ కమిషనర్‌ను గురువారం తన కార్యాలయంలో కలవవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ హౌసింగ్ అధికారులతో మాట్లాడుతూ వారంలోగా రికార్డుల్లోఉన్న విధంగా కాలనీలోని ఇళ్ల నిర్మాణాలు ఉండా లన్నారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రయాణికులపై భారం తగదు

- సెస్ ఛార్జీలను తగ్గించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్



మాట్లాడుతున్న శివకుమార్

ప్రయాణికులపై ఛార్జీలు పెనుభారంగా ఉన్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జమ్మలమడుగు-ముద్దనూరు మధ్య 20 కిలోమీటర్లు ఉందన్నారు. ఇందుకుగానూ రూ.40 టికెట్ వసూలు చేస్తున్నారన్నారు. ముద్దనూరు కొత్తరోడ్డుకు రూ.35, కొత్తరోడ్డు నుంచి జమ్మలమడుగుకు రూ.30 రూపాయలు ఆర్‌టిసి ఛార్జీలు వసూలు చేయడం చాలా బాధాకరమన్నారు. 10 కిలోమీటర్లకు రూ.30 ఏంటని ఆయన ప్రశ్నించారు. టోల్‌గేట్ పేరుతో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సెస్ ఛార్జీలను తగ్గించి ప్రయాణికులకు పెనుభారం తగించాలని కోరారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

స్థానిక పంచాయతీ పరిధిలోని నంద్యాల రామ్ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో మెగా కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించనున్నట్లు సర్పంచ్ యనమల సుధాకర్ ఒక ప్రకనలో పేర్కొన్నారు. ఉచిత శిబిరం ఉదయం పది గంటలకు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తారని చుట్టుప్రక్కల మండలాల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని, ఆయన సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి, నగర మహిళా అధ్యక్షురాలు మురికినాటి సునీత కోరారు. గురువారం నగరంలోని రిమ్స్ ఆస్పత్రితోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, పార్లమెంట్ మీడియా కో - ఆర్డినేటర్ జనార్దన్, కడప 1వ డివిజన్ ఇన్‌ఛార్జి రామాంజనేయులు, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట



ఆలయంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

మండలంలోని గండి అంజనేయస్వామిని గురువారం రాయచోటి ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఓ వివాహ వేడుకల్లో పాల్గొన్నేందుకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో అధికారి ముకుందరెడ్డి స్వాగతం పలికారు. పూజ అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై శ్రీకాంత్‌రెడ్డి ఆరా తీశారు. పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాఘవేంద్రరావు, ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లి పంచాయతీ, వివేకానంద నగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాజారామ్‌రెడ్డి, టిటిడిపి పాలకమండలి సభ్యుడు మారుతీప్రసాద్, ఎంపిపి శేఖర్ యాదవ్, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి పేరం సునీత, కన్వీనర్లు కుమార్, సుధాకర్, కంభం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు స్వాతి, లక్ష్మీనారాయణరెడ్డి, సుమలత, అరుణకుమారి, తాటి లక్ష్మీదేవి, కొత్తపల్లి పంచాయతీ ముఖ్యనాయకులు జంగమయ్య, శ్రీను, బాలయ్య, శేఖర్‌కుమార్, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - ఖాజీపేట



రికార్డులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

మండల పరిధిలోని మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం విజిలెన్స్ బృందాధికారి లోకేశ్వర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ గది, సిబ్బంది అటెండెన్స్, ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, పథకాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన్, సిబ్బంది పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడిగా గంగాధర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు



గంగాధర్



గంగన్న

యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడిగా గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజ ఆధ్వర్యంలో గురువారం ప్రొద్దుటూరు కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైంది. ప్రధాన కార్యదర్శిగా గంగన్న, గౌరవాధ్యక్షునిగా కొండయ్య, సహాధ్యక్షులుగ లక్ష్మీదేవి, కోశాధికారిగా మోహన్ కుమార్‌ను ఎన్నుకొన్నారు. జిల్లా కౌన్సిలర్లుగా సుందరం, నాగరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అరుణతోపాటు తొమ్మిది మంది కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రుడు పాల్గొన్నారు.

20న ప్రజ్ఞా వికాసం నమూనా పరీక్ష

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించనున్న ప్రజ్ఞా వికాసం నమూనా పరీక్షను విద్యార్థులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్ కోరారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్‌రావ్ పర్యవేక్షణలో ఈనెల 20న మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష 100 మార్కులకు ఉంటుందన్నారు. ప్రశ్న పత్రంలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయన్నారు. ఎంట్రీ ఫీజు రూ.30 ఉంటుందన్నారు. కార్యక్రమంలో సాయికృష్ణ, ఓబులేష్, అరుణ్ పాల్గొన్నారు.

11, 12న జాతీయ నాస్తిక మేళా

ప్రొద్దుటూరు : ఈనెల 11, 12 తేదీల్లో గుంటూరు జిల్లా మంగళగిరి దగ్గర చారువాక ఆశ్రమంలో నిర్వహించే 31వ జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు పల్లవోలు రమణ కోరారు. ఆ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ మేళాలో వక్తలు పలు అంశాలపై మాట్లాడుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా నుండి పెద్దఎత్తున నాస్తికులు, హేతువాదులు, వామపక్ష భావాలుగల వారు హాజరవుతారని రమణ తెలిపారు.

ఎలాంటి ఇబ్బందులకు తావివ్వరాదు

చాపాడు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సుభాని సూచించారు. గురువారం అన్ని శాఖల అధికారులతో దేవస్థానం ఆవరణలో ఆలయ ఇఒ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్యూలైన్, తాగునీటి వసతి, హెల్త్ సెంటర్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ పనులు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులు కోవిడ్ నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మమయ్య, ఆలయ చైర్మన్ జిటి వెంకట సుబ్బారెడ్డి, ఇఒపిఆర్‌డి రాధా కృష్ణవేణి, ఎస్ఐ కెసి రాజు, అల్లాడుపల్లె సర్పంచు జిఎం కిషోర్‌కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.